క్లుప్తంగా

కళ్లద్దాల పంపిణీ



కళ్లద్దాలు అందజేస్తున్న కౌన్సిలర్ సునీత

హిందూపురం టౌన్: వైఎస్సార్ కంటి వెలుగు పథకంలో భాగంగా ఉచితంగా మంజూరైన కంటి అద్దాలను కౌన్సిలర్ సునీత అందజేశారు. బుధవారం పట్టణంలోని 13వ వార్డు ఎస్.సడ్లపల్లిలో సచివాలయంలో కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 70 మందికి వైఎస్సార్ కంటి వెలుగు ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి చేరిన వారితో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప

గుడిబండ: మండల పరిధిలోని కొంకల్లు గ్రామానికి చెందిన మంజునాథ్, విష్ణేష్ అనుచరులు బుధవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి సమన్వయకర్త ఈరలక్కప్ప పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అశ్వథ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ చేయూత సభ

పరిగి: మండల కేంద్రంలోని బీరప్ప ఆలయ కళ్యాణ మండపంలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు వైఎస్సార్ చేయూత సభ నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీడీఓ సుహాసినమ్మ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ముఖ్య అతిథిగా మంత్రి ఉషశ్రీచరణ్ హాజరవుతున్నారన్నారు.

అమరాపురంలో...

అమరాపురం: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయం ఆవరణలో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు వైఎస్సార్ చేయూత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఏపీఎం.తిప్పన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరవుతారన్నారు.

మంత్రి ఉషశ్రీచరణ్ కటౌట్‌కు నిప్పు



కాలిపోయిన కటౌట్

పెనుకొండ రూరల్: రాష్ట్ర మంత్రి , వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీచరణ్‌కు సంబంధించిన కటౌట్‌కు మంగళవారం రాత్రి దుండగులు నిప్పు పెట్టారు. పట్టణంలోని హరిపురం వై జంక్షన్ వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కటౌట్‌ను కాల్చివేశారు. నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన ఉషశ్రీచరణ్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కటౌట్‌కు నిప్పు పెట్టారని వైఎస్సార్‌సీపీ నాయకులు చెబుతున్నారు. ఈ ఘటనకు కారణమైన వారిని శిక్షించాలని కోరారు.

నేడు పెనుకొండలో ఆత్మీయ పలకరింపు

పెనుకొండ రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి ఉషశ్రీచరణ్ భర్త చరణ్ రెడ్డి గురువారం ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించనున్నారు. మునిమడుగు, గుట్టూరు, అమ్మవారిపల్లి, మక్కాజిపల్లి, వెంకటగిరిపాళ్యం, చంద్రగిరి, దుద్దేబండ, హరిపురం, కురుబవాండ్లపల్లి, రాంపురం, కొండంపల్లి, శెట్టిపల్లి, పెనుకొండ, అడదాకులపల్లి, నాగలూరు, బండ్లపల్లి, మావటూరు, సత్తారుపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించనున్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించండి



సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

పెనుకొండ: త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని సబ్‌కలెక్టర్ అపూర్వభరత్ రాజకీయ పార్టీల నాయకులను కోరారు. పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఏ విధమైన ఇబ్బందులున్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ఫారం 6, 7, 8 పై ఎన్నికల సిబ్బందితో చర్చించారు.

పండుగలా వ్యవసాయం

- ఆర్బీకేల ద్వారా అన్ని రకాల సేవలు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- రైతు భరోసాతో పెట్టుబడికి ఇబ్బందిలేకుండా చర్యలు
- పంట నష్టపోయిన వారికి పక్కాగా పంటల బీమా డబ్బులు
- ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందని రైతుల హర్షం



లేపాక్షి మండలం కల్లూరు గ్రామంలో సాగులో ఉన్న రాగి పంట



కల్లూరులోని రైతు భరోసా కేంద్రం

హిందూపురం అర్బన్: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులను చిన్నచూపు చూశారు. అసలు వ్యవసాయమే దండగ అని కూడా మాట్లాడారు. విత్తనం నుంచి ఎరువులు, పురుగు మందుల కోసం అన్నదాతలు రోడ్డెక్కేవారు. నకిలీ విత్తనాల సంగతి ఇక చెప్పాల్సిన పనేలేదు. కరెంటు, రుణాల కోసం రైతులు రోడ్లపై, కార్యాలయాల వద్ద ఆందోళనలు, ధర్నాలు చేసినా పట్టించుకొనేవారు కాదు. అయితే ఇదంతా గతం నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వ్యవసాయాన్ని పండుగలా మార్చారు. రైతు భరోసా కేంద్రాలతో గ్రామస్థాయిలోనే విత్తనం, ఎరువులు, ఇతరాతలన్నీ అందిస్తున్నారు. దీనికి తోడు ఉచిత విద్యుత్‌ను పక్కాగా అమలు చేస్తున్నారు.

రైతు భరోసాతో భరోసా

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతు భరోసా పథకంతో రైతులకు భరోసా ఇస్తోంది. పంట పెట్టుబడికి ప్రతి ఏడాది రూ.12,500 ఇస్తుండటంతో రైతులకు దిగులు లేకుండా పోయింది. ఉచిత విద్యుత్, ఎరువులు, యంత్రాలు, డ్రిప్ ఇలా ఏదైనా సరే అన్నదాతలకు లేదనకుండా సాయం చేస్తుండటంతో రైతులంతా వ్యవసాయంపై దృష్టిసారించారు. గతంలో లాగా ఎక్కడా వలసలు కూడా లేవు. హిందూపురం సబ్ డివిజన్‌లోని హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి, గోరంట్ల వ్యవసాయ సిబ్బంది రైతులకు రైతు భరోసా కేంద్రాల్లోని సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారు. పంటలపై రైతులకు ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించేలా...

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేలా వైఎస్ఆర్ ఇంటి గ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌ల ద్వారా విత్తన శాంపిళ్ల సేకరిస్తున్నారు. జిల్లాలోని వ్యవసాయ డివిజన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ల్యాబ్‌ల్లో రైతులు తీసుకొచ్చిన విత్తనాన్ని ఉచితంగా పరీక్షించి విత్తన మొలక శాతం నివేదికను వారం రోజుల్లోపు ఇస్తున్నారు. పురుగు మందులు, ఎరువుల రిపోర్టులను 3–5 రోజుల్లో ఇస్తున్నారు.

పంటల బీమాతో అండ

2021లో పంటల బీమా కింద 11,389 మంది రైతులకు రూ.1049 కోట్లు వారి ఖాతాల్లో జమ అయ్యాయి. అలాగే 2022లో పంటల బీమా కింద 5,847 మంది రైతులకు రూ.8.03 కోట్లు, 2023లో 9,534 మంది రైతులకు రూ.6.66 కోట్లు అందించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది.

హిందూపురం వ్యవసాయ సబ్‌డివిజన్‌లో రైతులకు అందించిన రైతు భరోసా, పీఎం కిసాన్ మొత్తం ఇలా..

సంవత్సరం	రైతులు	రైతు భరోసా, పీఎం కిసాన్ మొత్తం (రూ.కోట్లలో)
2019-20	43,638	58.87
2020-21	41,611	56.1
2021-22	42,543	57.42
2022-23	40,935	40.45
2023-24	42,447	52.48

విత్తనాలు సరిగ్గా అందేవి కావు



గతంలో వేరుశనగ విత్తనం కోసం రెండు, మూడు రోజుల పాటు క్యూలో నిలబడితే అరకొర విత్తనం దక్కేది. ఖరీఫ్ ప్రారంభంలో పనులు వదిలి వెళ్లాంటే ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు ఆ బాధలు తప్పాయి. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు మా గ్రామంలోనే అధికారులు ఇస్తున్నారు. దీంతో సమయం ఆదా అవడమే కాకుండా నాణ్యమైన విత్తనాన్ని సైతం పొందుతున్నాం. రైతు భరోసా కేంద్రాలు మాకెంతో ఉపయోగకరంగా ఉన్నాయి. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– చంద్రశేఖర్‌రెడ్డి, పరిగి

ఇప్పుడు ఏ ఇబ్బందీ లేదు



ఆర్బీకేలతో రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉంటోంది. రాయితీ ధరకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ఇన్‌పుట్ సబ్సిడీ, కౌలు రైతు కార్డుల జారీ, పంటల బీమాలో ఈ క్రాపింగ్, ఈ–కేవైసి నమోదు ఇలా విత్తనం నుంచి విక్రయం వరకు అన్నిరకాల సేవలు ఆర్బీకేలే అందిస్తున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ సహాయకులు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో మాకు సూచనలు, సలహాలు ఇస్తూ వ్యవసాయంలో ఇబ్బంది లేకుండా చేస్తున్నారు.

– నరసింహప్ప, లేపాక్షి

ఉచితంగానే బోరు వేశారు



నాకు 2.84 ఎకరాల భూమి ఉంది. అయితే బోరువేసుకొని పంట సాగుచేయాలంటే డబ్బులు కావాలని మిన్నకుండిపోయ్యాను. అయితే జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత జలకళ కింద వ్యవసాయ బోరుకు దరఖాస్తు చేసుకున్నాను. ఉచితంగా ప్రభుత్వం బోరు వేయడంతో పుష్కలంగా నీళ్లు పడ్డాయి. విద్యుత్ కనెక్షన్ కూడా ఇచ్చారు. పంట పెట్టుకొని హాయిగా జీవిస్తున్నాను. ఇదంతా ముఖ్యమంత్రి జగన్ చొరవే. ఆయనకు రుణపడి ఉంటా..

– గౌస్‌మొద్దీన్, సిరివరం, లేపాక్షి మండలం

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



పార్టీలో చేరిన వారితో చరణ్‌రెడ్డి

రొద్దం: పేదల పెన్నిధిగా సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని మంత్రి ఉషశ్రీచరణ్ భర్త చరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సానిపల్లి, చోళేమర్రి, నల్లూరు, కలిపి, పెద్దమతూరు, చెరుకూరు, చిన్నమంతూరు, దొడగట్ట, రెడ్డిపల్లి, తాడంగిపల్లి, ఎం కొత్తపల్లి, నారనాగేపల్లి, బూచెర్ల, ఆర్ లోచెర్ల, తురకలాపట్నం, కోగిర, కంబాలపల్లి, బొక్సంపల్లి తదితర గ్రామ పంచాయతీల్లో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

మండలంలోని నల్లూరుకు చెందిన పలు టీడీపీ కుటుంబాలు చరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలతో చేరిన వారిలో మిద్దింటి సోము, సి.అప్పన్న, సుబ్బరాయప్ప, కేఎం నరసింహప్ప తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, కోఆప్షన్ షఫీవుల్లా, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణరెడ్డి, కేపీ శ్రీనివాసులు, జెడ్పీటీసీ భర్త అక్కులప్ప, ముఖ్య నాయకులు ఎన్ నారాయణరెడ్డి, సి.నారాయణ రెడ్డి, రాజారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలోని చౌడేశ్వరి కల్యాణ మంటపంలో గురువారం జరిగే వైఎస్సార్ చేయూత కార్యక్రమానికి రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఉషశ్రీచరణ్ హాజరవుతారని మంత్రి కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

మహిళా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

- ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప



మడకశిర: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప



అగళి: సమావేశానికి హాజరైన మహిళలు

మడకశిర: మహిళా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు. పట్టణంలోని షిర్డిసాయిబాబా ఆలయ ఆవరణలో బుధవారం వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకాలకు సంబంధించిన మెగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన మాట ప్రకారం మహిళా సంఘాల రుణాలను మాఫీ చేశారని చెప్పారు. చంద్రబాబు గతంలో మహిళా సంఘాల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తానని చెప్పి మోసం చేశారని గుర్తు చేశారు. అయితే వైఎస్ జగన్ చెప్పిన మాట ప్రకారం రుణాలను మాఫీ చేసి మహిళలను ఆదుకున్నారన్నారు. మహిళలు వైఎస్ జగన్‌కు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ అధికారంలో ఉంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. చంద్రబాబు మాయ మాటలకు మహిళలు మోసపోవద్దని కోరారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి మహిళలను లక్షాధికారులుగా చేసిన ఘనత వైఎస్ జగన్‌దేనని కొనియాడారు. రెండోసారి జగన్ ముఖ్యమంత్రి కావడానికి మహిళలందరూ సహకరించాలని కోరారు.

రొళ్లలో...

రొళ్ల: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం ఆవరణలో నాల్గో విడత వైఎస్సార్ ఆసరా, చేయూత సంబరాల కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గత నాలుగున్నరేళ్ల పాలనలో 99 శాతం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. అనంతరం వైఎస్సార్ ఆసరా, చేయూత ద్వారా 8,993 మంది లబ్ధిదారులకు రూ.16.36 కోట్లు మెగా చెక్కును మహిళలకు అందించారు.

అగళిలో....

అగళి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప అన్నారు. అగళిలోని ఎంపీడీఓ కార్యలయం ఆవరణలో బుధవారం ఏరియా కో ఆర్డినేటర్ నాగరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా వారోత్సవాలను నిర్వహించారు. ఈరలక్కప్ప మాట్లాడుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పెద్దపీట వేశారన్నారు. సంఘాల సభ్యులు మాఫీ జేసిన రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అబివృద్ధి చెందాలన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌తో జతకట్టి వస్తున్నారని, వారి మాటాలు నమ్మకుండా జగనన్నను ఆశీర్వదించాలన్నారు. అనంతరం 626 సంఘాలకు 5,995 మహిళా సభులకు రూ 3.74 కోట్ల మెగా చెక్కును అందజేశారు.

పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు

మడకశిర, అగళి, రొళ్ల మండలాల్లో జరిగిన వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి. పెద్ద ఎత్తున మహిళలు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మంత్రి నర్సేగౌడ్, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, జీబీ శివకుమార్, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు కాంతరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, ఎంపీపీ కవిత, రేణుక, జెడ్పీటీసీ సభ్యులు సరోజమ్మ, భూతరాజు, అనంతరాజు, సింగల్‌విండో అధ్యక్షులు రామిరెడ్డి, చంద్ర, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, గుడిబండ ఎంపీపీ రాధమ్మ, డైరెక్టర్ శాలిని, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీరాములు, సత్యనారాయణ, సర్పంచులు లక్ష్మమ్మ, రామలక్ష్మమ్మ, ఎంపీటీసీ సౌమ్య, కోఆప్షన్ మెంబర్ నాసిర్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు స్టూడియో శ్రీనివాస్, నరసింహారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శివన్న పాల్గొన్నారు.

వైఎస్సార్ చేయూత మెగా చెక్కు పంపిణీ



మెగా చెక్కు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, అధికారులు

చిలమత్తూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించి ఇచ్చిన మాట ప్రకారం పథకాలు అమలు చేస్తున్నారనిఎంపీపీ పురుషోత్తమరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన 'వైఎస్సార్ చేయూత' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 3,117 మంది చేయూత లబ్ధిదారులకు రూ.5.84 కోట్లు మెగా చెక్కును ఎంపీపీ పురుషోత్తమరెడ్డి డ్వాక్రా సంఘాల మహిళలకు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ సహకారంతో మూడు సంఘాలకు రూ.50 లక్షలు రుణాలు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామ్‌కుమార్, ఏపీఎం భారతి, సర్పంచులు మురళీమోహన్, బందేపల్లి శంకర్ రెడ్డి, ఎంపీటీసీలు రాఘవేంద్రరెడ్డి, మంజునాథ్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు దివాకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, షాకీర్, నయిముల్లా, రవీంద్రరెడ్డి,అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్‌పై ఎగ్జిబిషన్



కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీలు

లేపాక్షి: మండలంలోని చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పోషన్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఐసీడీఎస్ సీడీపీఓ రెడ్డిరమణమ్మ ఆధ్వర్యంలో న్యూట్రిషన్‌పై ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ ఎగ్జిన్ బిషన్ ద్వారా పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్‌ను ఎలా అందించాలి, న్యూట్రిషన్ వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుధామణి, సూపర్‌వైజర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి



హిందూపురంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, మహిళలు

హిందూపురం: 'జగనన్న సొంతింటి కల నెరవేర్చాడని చెప్పడంతో టీడీపీ, జనసేన నాయకులు పేదింటి మహిళ అయిన గీతాంజలిని వేధించాయి. దోషులను కఠినంగా శిక్షించాలి' అని వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త బి శాంతమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్.దీపిక డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో స్థానిక అర్అండ్‌బీ అతిథి గృహం వద్ద నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. గీతాంజలి చిత్రపటం వద్ద ఆమె ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి అంజలి ఘటించారు. దీపిక, శాంతమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం లబ్ధి జరిగిందన్న మాటలను సహించలేని టీడీపీ, జనసేన రాబంధులు గీతాంజలిని సోషల్ మీడియాలో ట్రోల్స్‌చేసి చివరికి ఆమె ఆత్మహత్య చేసుకునేలా పూరిగొల్పారన్నారు. ఆమెను వేధించిన వారందరినీ కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు చౌళూరు మధుమతిరెడ్డి, మాజీ సమన్వయకర్త వేణుగోపాల్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పది పరీక్షలు

రొళ్ల: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం హెచ్ఎంలతో ఎంఈఓ శ్రీధర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరలో జరిగే పదో తరగతి పరీక్షలపై వారికి పలు సూచనలు చేశారు. కేజీబీవీ, రొళ్ల రెండు సెంటర్ల ద్వారా మొత్తం 436 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

కల్లూరులో పోలీసుల కవాతు



కల్లూరులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

లేపాక్షి: సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండలంలోని కల్లూరు, కొండూరు గ్రామాల్లో బుధవారం సాయంత్రం పోలీసులు కవాతును నిర్వహించారు. ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ ఈరన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పరిగి: అందరి సహకారంతో ప్రశాంతయుత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. బుధవారం మండలంలో సీఐ యుగంధర్ నేతృత్వంలో పరిగి ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు.

లేపాక్షిలో అభినందన సభ

లేపాక్షి: మండల కేంద్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం కావడంతో బుధవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ ఈరన్న ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేసిన ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీఅంజినరెడ్డి, తహసీల్దార్ బాలనరసింహులు, ఎంపీడీఓ వాసుదేవగుప్తా తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

ఉన్న ఊళ్లోనే ఉపాధి కల్పించండి

రొళ్ల: ఉన్న ఊళ్లలోనే ఉపాధి ద్వారా పనులు కల్పించి వలసలు నివారించడానికి కృషి చేయాలని ఇన్‌చార్జ్ ఏపీడీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాది సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.